స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 242 • హైదరాబాద్ సోమవారం 27-8-62 • 4 పేజీలు 7 నయాపైసలు

ఆశియాపరుగుపీరుడుగా ఇండొనీషియా విద్యార్థి

జకార్తా, ఆగస్టు 26

ఆసియా ఖండంలోని పరిరక్షిత సేకాండ్ స్టేడియంలో జరుగుతున్న ఆశియా క్రీడోత్సవాలలో నేడు జపాన్ అరు బంగారు పతకాలు సాధించింది. అయితే నేడు ఇండొనీషియా విద్యార్థి మహమ్మద్ సారంగ్ వంద మీటర్ల పరుగు పందెంలో 10.5 సెకండ్లలో గెలిచి ఆశియా పరుగుపీరుల్లో పేరు పొందాడు. నిన్నటి సెమీఫైనల్స్‌లో ఫిలిప్పీన్స్ అథ్లెట్ కన్నా యీ ఇండొనీషియా వైద్య విద్యార్థి సెకండులో పదోవంతు తక్కువ కాలంలో పరుగెత్తి గెలిచాడు.

టిస్టా వరద మృతుల సంఖ్య 150 ఉంటుందట

గాంగ్‌టక్, ఆగస్టు 26

సిక్కింలో టిస్టానదిమీద టూంగ్ వద్ద వంతెనమీది ఆగస్టు 24 రాత్రి చనిపోయినవారి సంఖ్య 150 వరకూ ఉన్నట్లు నేడు తెలుపబడుతున్నది. అధికార వర్గాలవారు మాత్రం 90 మంది కార్మికులు చనిపోయారంటున్నారు. కలింపాంగ్‌కు పోయే రోడ్లన్నీ కూడా తీవ్రవర్షాలవల్ల పలుచోట్ల గండ్లు పడినట్లు, ఊర్జిలింగ్, సిలుగురి రోడ్లు కూడా ప్రయాణానుకూలముగా లేవని తెలుస్తున్నది. అస్సాం వరద మృతుల సంఖ్య నేడు 27కు పెరిగింది; ఒక్క కామరూప్ జిల్లాలోనే 12 మంది చనిపోయారు.

శాసన సభల్లో గంద్రగోళ సంఘటనలపట్ల రాష్ట్రపతి విచారం

చైనా సరిహద్దు చౌకీలపై పలుమార్లు కాల్పులు

భారత సైనికులు జరిపారని న్యూచైనా వార్తా సంస్థ ఆరోపణ

హాంగ్ కాంగ్, ఆగస్టు 26

భారత సేనలు భారత-చైనా సరిహద్దు నధిగమించి చైనా చౌకీలపై కాల్పులు జరిపాయని న్యూచైనా వార్తా సంస్థ నిన్న ఆరోపించింది.

గత వారంగు దినాలలో గాల్వాన్ నదిలోయ మరియు పాంగాంగ్ సరస్సు ప్రాంతమందు భారత సేనలు పెక్కు పర్యాయాలు చైనా చౌకీలపై కాల్పులు జరిపాయట.

ఆగస్టు 22 న భారత సేనలు ఒక చైనా చౌకీ ఫిల్లాంగుమేరలో తిరుగాయని, మరికొందరు సైనికులు మొన్న పాంగాంగు సరస్సు దక్షిణ తీరముపైని యింకొక చౌకీని చుట్టుముట్టాయనీ, ఇందువలన ఇంతవరకు మొన్నటూలేని తీవ్ర పరిస్థితి ఏర్పడిందని ఆరోపణలో ఉంది.

ఆగస్టు 21 ఉదయం భారత సైనికులు గాల్వన్ నది లోయలోని చైనా ప్రాంతంలోకి ప్రవేశించి, చైనా సరిహద్దు కడకు కళాంపై రెండు పర్యాయాలు కాల్పులు జరిపారట. ఆగస్టు 23 పాయంత్రం మళ్ళీ చైనా చౌకీలకు ఒక ఫర్లాంగు మేరవరకు వచ్చిన భారత దళాలు తిరిగి రెండు పర్యాయాలు కాల్పులు జరిపాయట. ఆగస్టు 23 న భారత సైనికులు మోటారు బోట్లపై పాంగాంగు సరస్సుగుండా చైనా సరిహద్దులోకి ప్రవేశించి సరస్సునుదాటవలసి వస్తున్న చైనా సైనికులపై తొమ్మిది పర్యాయాలు తుపాకులు ప్రేల్చారని వార్తాసంస్థ ఆరోపించింది. ఈ సంఘటన మధ్యాహ్నం జరిగిందట. ఆ తరువాత 30 మంది భారత సైనికులు ఒక చౌకీ 850 గజాల మేరలోకి వచ్చి కాల్పులు జరుపుటకాయత్తపడినారని తరువాత మరికొందరు గూడ చౌకీ పరిసరాలలోకి వచ్చారని ఆరోపణలో ఉంది.

కాల్పులు జరిపినట్లు ప్రభుత్వానికి సమాచారమే అందలేదట

న్యూఢిల్లీ, ఆగస్టు 26

గాల్వన్‌లోయ లేక పాంగాంగు సరస్సు ప్రాంతంలో భారత సైనికులు కాల్పులు జరిపినట్లు భారత ప్రభుత్వానికి సమాచారమందలేదని విదేశీ యవ్యవహార మంత్రిత్వ ప్రతినిధి నేడు తెలిపాడు.

భారత సైనికులు చైనా చౌకీపై పెక్కు పర్యాయాలు కాల్పులు జరిపారని పెకింగునుండి వెలువడిన వార్తలపై ఆయన పైవిధంగా చెప్పారు.

శాంతి ప్రయోజనాలకు విరాళం

సెప్టెంబర్ 9 న ఒకపూట భోజనం మానాలని జయప్రకాశ్ విజ్ఞప్తి

కలకత్తా, ఆగస్టు 26

సెప్టెంబర్ 9 వ తేదీన ఒకపూట భోజనమును మాని అందువల్ల మిగులుబాటగు డబ్బును శాంతి పని నిమిత్తం ఉపయోగార్థం అఖిలభారత శాంతి సేనా మండలికి విరాళంగా పంపాలని మండలి అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రజల పక్షార్థించాడని మండలి ప్రతినిధి ఒకరు నిన్న యిచట తెలిపారు. విరాళాలను కార్యాలయానికి అంపాలి.

సెప్టెంబర్ 9 వ తేదీన బర్టులాండ్ రస్సెల్ జాయకత్వాన లండన్‌లో అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శన జరుగనుంది. అదేరోజు భారతదేశ మంతటా మండలిమూడ ప్రదర్శనలుజరుపుతుంది.

కేరళ ప్రజారోగ్యమంత్రి వెలప్పన్ మృతి

రాష్ట్రమంతటా నేడు సంతాప దినం

త్రివేండ్రం, ఆగస్టు 26

కేరళ ప్రజారోగ్య, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ వి. కె. వెలప్పన్ (కాంగ్రెస్) నేడు ఉదయము 8-15 గంటలకు హృద్రోగముపల్ల మరణించాడు.

వెలప్పన్ నిన్న త్రివేండ్రములో 69వ జన్మదినాన్ని జరుపుకుని అలెప్పీ జిల్లాలో ఒక సమావేశములో పాల్గొనుటకు రాజధానిముంది కారులో బయలుదేరి వెళ్తుండగా కారవలంతెనను సమీపించినపుడు రెండు మూడు పర్యాయాలు తీవ్రంగా దగ్గి ఆయాసముతో క్రుంగిపోయాడట, వెంటనే 1న్నర ఫర్లాంగు దూరమందలి నిండకరా ప్రాథమిక హాస్పిటలుకు తీసుకెళ్ళి వైద్యసహాయము అందించవేసినా లాభంలేకపోయిందట్లో మంత్రి వెంట ప్రయాణించిన ఉప రాష్ట్రపతి కాయర్ తెలిపాడు. అంత్యక్రియలతో మృతదేహాన్ని త్రివేండ్రమ్‌కు తీసుకు వెళ్ళారు. కేరళ శాసనసభాపతి వెలప్పన్ మృతిపట్ల మిక్కిలి విచారాన్ని తెలిపుచున్నారు. మరణవార్త తెలియగానే కేరళ పదిహేనవ మంత్రివర్గ సమావేశము పగంవరకు దింతపడింది. ఆగస్టు 27న సంతాపదినంగా అధికారిక గజెట్‌లో ప్రకటించారు. పాఠశాలలు పగంవరకే మూసివేయబడతాయి.

1966-67 వరకు 70 లక్షల టన్నుల పెట్రోలు

దేశములో ఉత్పత్తి కనకాళ ముంటుందనిశ్రీ మాలవీయ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 26

1966-67 వరకు భారత దేశం 70 లక్షల టన్నుల పెట్రోలియం ఉత్పత్తి అను పాదించగలదని గనులు, ఇంధనములు మంత్రి శ్రీ కె. డి. మాలవీయ కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సమావేశములో తెలిపారు.

1966-67 వరకు భారత దేశానికి 147 లక్షల టన్నుల పెట్రోలు ఉత్పత్తులవసరముంటాయి. 60 శాతము దేశములోనే ఉత్పత్తి కావుటకు వీలుంటుందని మా వెంపరిశోధన, పరిశుద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఆయన చెప్పాడు. సమావేశానికి శ్రీ మాలవీయ అధ్యక్షత వహించారు.

దుమ్రాం రైలు ప్రమాదము

అజాగ్రత్తవల్లే సంభవించిందో పన్యాల్ వెల్లడి

పాట్నా, ఆగస్టు 26

గత వారాలలో జరిగిన దుమ్రాం రైలుప్రమాదం అజాగ్రత్తవల్లే సంభవించిందని భారతప్రభుత్వ అదనపు సొలిసిటర్ జనరల్ శ్రీ హెచ్.ఎన్. పన్యాల్ విచారణా సంఘానికి తెలిపాడు. ఈ ప్రమాదంలో 74గురు మరణించారు.

పారిశ్రామికంగా కేంద్రానికి రాష్ట్రాలపట్ల సమానత

ఆప్పుడే నరియైన జాతీయ సమైక్యత సాధ్యమని శ్రీ బ్రహ్మానందరెడ్డి

మద్రాసు, ఆగస్టు 26

సరియైన జాతీయ సమైక్యతా సాధనకు పారిశ్రామిక రంగంలో అన్ని రాష్ట్రాలు సమాన స్థాయిలో నుండునట్లు చూడాలని, కనీసం కేంద్ర పరిశ్రమలను అన్ని రాష్ట్రాలలో నిష్పక్షపాతంగా యేర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి గత రాత్రి యిచట అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి యిచట ఆంధ్ర వాణిజ్య సమాఖ్య పక్షాల సమావేశంలో మాట్లాడుచు ఆంధ్ర ప్రదేశ్‌కు మొదటి రెండు ప్రణాళికలలో అన్యాయం జరిగిందని, యిపుడు కేంద్రం కొంత శ్రద్ధవహించినా యేమంత లాభదాయకంగా లేదని ఆరోపించారు.

కొన్ని పరిశ్రమల స్థాపనకు ఆంధ్రలో మిక్కిలి పదార్థాలు, సరియైన వాతావరణం లేకున్న వీటివైపు పరిశ్రమలను స్థాపించకుండా అన్యాయం చేయుట తగదని ఆయన అన్నారు.

"వ్యవసాయ రాష్ట్రమైన ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక రంగంలో ప్రాథమిక దశయందున్నది. కాని పారిశ్రామికాభివృద్ధికి యెన్నో అవకాశాలున్నాయి. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిపరచుటకు ప్రభుత్వ, వ్యాపారులు శ్రద్ధవహించాల్సియుంది" అని ఆర్థిక మంత్రి చెప్పారు.

ఈ సందర్భం శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్రాభివృద్ధి ఋణ సేకరణను విజయవంతమొనర్చాలని కోరారు. హైదరాబాద్ సహకార్ ప్రస్తుతము వీలైనంత త్వరలో పూర్తి చేయాలనుందని, రాష్ట్రానికి కేంద్రం ఆర్థికంగా సహాయపడి త్వరితగతి నిర్మాణానికి సహాయపడాల్సి యుందని ఆయనఅన్నారు. ప్రజలు ప్రభుత్వానికిచ్చు ఋణాలను సద్వినియోగం చేస్తామని ఆయన హామీ యిచ్చారు.

13 మధ్యాహ్న భోజన కేంద్రాలు

మార్కాపేట సమితి స్కూళ్ళలో యేర్పాటు

నల్లగొండ, ఆగస్టు 26

మార్కాపేటపంచాయతీసమితి తన అధీనంలో వున్న వివిధ పాఠశాలలలో 13 మధ్యాహ్నాలోజన కేంద్రాలు నెలకొల్పింది. ఈ యేర్పాటు వల్ల 885 మంది విద్యార్థులకు మధ్యాహ్నాలోజన సౌకర్యం లభించింది. శేర్ సంస్థ నుంచి లభించిన సహాయంతో ఈస్కీం అమలుపరచ బడినది.

దేవరకొండలో తుంగభద్రాజల పరిశ్రమ కేంద్రం

దేవరకొండలో తుంగభద్రాజల చేత కేంద్రం ప్రారంభించుటకయి రూపొందించిన పథకాన్ని పరిశ్రమల సమితి ప్రాంతంలో కాటన్ ఫెసిలిటీ సెంటర్ యేర్పాటుచేయు ప్రతిపాదనను, రాష్ట్రపరిశ్రమలశాఖ ఆమోదించింది.

ప్రతివారూ పాలకుడు, పాలితుడూకూడా కనుక ఆత్మనిగ్రహం అవసరమని ఉద్బోధ

పార్లమెంటేరియన్లలో క్రమశిక్షణ లేమికి డా॥ రాధాకృష్ణ మందలింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 26

వాసనసభలలో వాటికి గందరగోళ సంఘటనలు అధికమౌతున్నందుకు రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ నేడు విచారం వ్యక్తపరిచారు. పార్లమెంటేరియన్లలో అధికంగా క్రమశిక్షణ ఉండవలసిన అవశ్యకత వాయన వత్కాణించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడూ, పాలకుడూ, పాలితుడుకూడా. కాబట్టి ప్రతిపనిపట్ల ప్రతి జీవనరంగంలోను ఆత్మనిగ్రహం చూపాలి అని రాష్ట్రపతి హెచ్చరించారు.

ఇక్కడి నెహ్రూ సెంటర్‌లోట్టలో పండిత మోతీలాల్ నెహ్రూ పాలరాతి విగ్రహాన్ని రాష్ట్రపతి ఆవిష్కరించారు స్వరాజ్యపార్టీ నాయకుడుగా మోతీలాల్ నెహ్రూ 1920 ప్రాంతాలా ఇక్కడ నివసించారు. పండిత మోతీలాల్ సంస్థాపించిన సహన దృష్టి, పార్లమెంటరీ మర్యాదల్ని రాష్ట్రపతి ప్రస్తావించి ఇతరులపట్ల మనఓర్పుతో వ్యవహరించాలని మన పట్ల మనం పత్యేకత చూపుకోవాలని అన్నారు.

నెహ్రూ కుటుంబంలో ఎవరికీ నైనా సరే ఓటుకన్న నెత్తురు మిగిలి ఉన్నంతకాలం స్వాతంత్ర్య పోరాటంలో ఓటమిని అంగీకరించేది లేదని మోతీలాల్ నెహ్రూ నేనన శపథాన్ని జ్ఞాపకాన్ని ప్రస్తావించి ఆ దేశభక్తి ఉద్యోగానికి అనువరణీయమన్నారు.

తిన్న తృప్తి కాలు, కుల మత ద్వేషాలను గురించి రాష్ట్రపతి విరసవ తెలుపుతూ యిటువంటి ద్వేషించడం నేర్పేదేది మతం కాదన్నారు. ఏమంటనిరైనా సహనము, అనగా హనవరత్వమూ ముఖ్య లక్షణాలని ఆయన పేర్కొన్నారు.

బ్రిస్సెల్స్ సమాలోచనల వివరాలు

భారతీయ పత్రికా రచయితలకు శ్రీ హీత్ వివరణ

లండన్, ఆగస్టు 26

బ్రసెల్స్‌లో జరుగుతున్న సమాలోచనలను లండన్‌లోని భారతీయ పత్రికా రచయితల సంఘప్రతినిధులకు లార్డుప్రివీసీల్ శ్రీ ఎడ్వర్డుహీత్ యిటీవల ఎరుకపరచినారు.

భారతీయ పత్రికా రచయితల సంఘం ఆధ్వర్యాన జరిగిన విందులో శ్రీ హీత్ ప్రసంగించారు. లండన్‌లోని భారత హైకమీషనర్ కార్యాలయంలో కౌన్సిలర్‌గా కొత్తగా నియమితులైన శ్రీ యు.ఎన్. జాత్ పాయ్‌కూడా విందులుపాల్గొన్నారు.

నేడే విజయవాడ మున్సిపల్ ఎన్నికలు

కార్యకర్తలు పలువురు చిత్తూరు నుండి రాక

విజయవాడ, ఆగస్టు 26

విజయవాడ మున్సిపాలిటీ గల 31 వార్డుల నుండి 36 గురు కౌన్సిలర్లను ఎన్నుకోడానికి విజయవాడ పౌరులు రేపు ఎన్నికల్లో పాల్గొంటారు. రేపు యీ ఎన్నికలవల్ల విజయవాడలో పెంపు ప్రకటించబడింది.

శాంతిభద్రతల రక్షణ నిమిత్తం పట్టణంలో 144 వ సెక్షన్ విధించబడింది. ఎన్నికల్లో కాంగ్రెసు, పట్టణ అభివృద్ధి సమితి పేరిట కమ్యూనిస్టు పార్టీ పోటీకి నిలిచాయి. చిత్తూరు ఉప ఎన్నిక ముగిసినందున అక్కడి నుండి కార్యకర్తలంతా విజయవాడ చేరడం ప్రారంభించారు.

రేపటి ఎన్నికల్లో ఎన్నుకోబడే విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ ఐదేళ్ళ పాటు అధికారంలో ఉంటుంది.

త్రినిడాడ్‌కుకామన్‌వెల్తు నత్వం

లండన్, ఆగస్టు 26

త్రినిడాడ్, టొబాగోదీవులు వచ్చే శుక్రవారంనాడు స్వాతంత్ర్యంపొందుతాయి.

అవి స్వాతంత్ర్యం పొందినప్పటి నుండి బ్రిటిష్ కామన్‌వెల్తు సత్యదేశాలు కానగానే కామన్‌వెల్తు ప్రభుత్వాలన్నీ అంగీకరించినట్లుఇక్కడ నేడు ప్రకటించబడింది.

చిత్తూరు ఉపఎన్నిక ఓట్లు లెక్కింపు

వేపంపేరి నియోజకవర్గంలో రంగాకు ఆధిక్యస్థితి

చిత్తూరు, ఆగస్టు 26

చిత్తూరు ఉపఎన్నిక ఓట్లు లెక్కింపు నేటి రాత్రికి ఒక్క వేపంపేరి అసెంబ్లీ నియోజకవర్గం తరకూ పూర్తయి కాంగ్రెసు అభ్యర్థికన్న స్వతంత్రపార్టీ అభ్యర్థికి 970 ఓట్లు ఆధిక్యస్థితి ఉన్నట్లు తేలినది.

మిగిలిన అరు అసెంబ్లీ నియోజకవర్గాలలోని ఓట్లు లెక్కింపు ఆలస్యమవుతుంది.

వేపంపేరి నుండి గత ఎన్నికల్లో కాంగ్రెసుకు స్వతంత్ర అభ్యర్థి గెలిచారు. వేపంపేరి నియోజకవర్గంలో అచార్య రంగాకు 24882 ఓట్లు, శ్రీ టి. ఎస్. విశ్వనాథరెడ్డికి 19678 ఓట్లు వచ్చాయి. 1584 ఓట్లు చెల్లలేదు.

అక్టోబర్‌లో ఫెడరల్ కాంగో అవతరణ

కటాంగాను సాధించాలేగాని సార్వభౌమాధికారం వదులుకొనేదిలేదని అదౌలా

లియోపాల్డువిల్, ఆగస్టు 26

కాంగో వివాదాన్ని పరిష్కరించి ఫెడరల్ పద్ధతి రాజ్యాంగాన్ని దేశానికి అమలు పరచేందుకు ఐక్యరాజ్య సమితి ఉన్నత కార్యదర్శి పథకంతో కానేకీభవిస్తున్నట్లు కాంగో ప్రధాని సిరిల్ అదౌలా గత రాత్రి ప్రకటించాడు.

తన్పరిపరి అవసరంగాలోస్తే "అన్ని విధాలా" కటాంగాతో తన వివాదాన్ని కాంగో పరిష్కరించుటకానికి పూనుకోగలదని కూడా అదౌలా కాంగో రేడియో ప్రసారాలలో గత రాత్రి తెలిపారు. జాతీయ సార్వభౌమాధికారాన్ని వదలుకొనే ఉద్దేశము ఎంతమాత్రం లేదన్నాడు కూడా. కాంగో సమస్య స్వస్తులమధ్య కీచులాటగాని, డబ్బుతోసంపోరాటంగాని కాదని కోటి 40 లక్షల పౌరుల జీవన పరిస్థితుల అభివృద్ధికాంక్ష మాత్రమేనని అదౌలా అన్నాడు. ఫెడరల్ రాజ్యాంగ స్థాపనకు పథకాన్ని గత ప్రభుత్వం తయారుచేస్తున్నదనీ పత్రికాసంపాదకులతో సమావేశమయ్యే పార్లమెంటుకు అది సమర్పించబడుతుందనీ అదౌలా తెలిపాడు.

అంతకుపూర్వం దేశీయాంగ వ్యవహారాల మంత్రి క్లీయోఫాస్ కామిటాటు ప్రసంగిస్తూ అక్టోబరు చివరకు ఫెడరల్ కాంగో అవతరణ జరుగుతుందనీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ప్రభుత్వాలకు అధ్యక్షులూ అప్పటికి ఫెడరల్ రాజ్యాంగానికి ఆమోదం తెలపడం పూర్తి కాగలదని అన్నాడు. అక్టోబరు మొదటివారంలో లియోపాల్డువిల్‌లో కాంగో రాష్ట్రాల అధ్యక్షుల సమావేశం జరుగుతుందట.

చైనా రష్యాలతో కాంబోడియా కలయిక

థాయిలాండ్, దక్షిణ వీట్నాంలు కాంబోడియాపై దురాక్రమణకు తెరదించడం పశ్చరమే మానకపోతే యీ రెండు దండితప్పకోడానికి చైనా, రష్యాలతో చేతులు కలపాలని తాను ప్రతిపాదిస్తానని ప్రిన్స్ సరోదం సిహానౌక్ ప్రకటించాడు.

కాంబోడియా సైనికశిక్షణ జరుపుటకు వచ్చిన సాహసపక్షుడు శ్రీ ఎం. రామగోపాలరెడ్డి యీ నిటికొరకు వచ్చిన సభ్యుడు రాష్ట్రపతి జరిగేషన్ మంత్రి దృష్టికి తెస్తూ భూములిలా దొండిపోతున్నందున ప్రభుత్వానికి కావలసిన ఆదాయం దు. 1500 నష్టపోతుందనీ రైతులకు దు. 40 లేదు నష్టం కాగలదని వివరించాడు. ఇంతవరకూ కరీంనగర్ జిల్లా అధికారులెవరూ యీ ప్రాజెక్టుల ప్రాంతాలకు రాలేదు పరిస్థితుల్ని పరిశీలించలేదు. కాబట్టి తక్షణమే జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును పంపి రైతులకు నీటిపారుదల సౌకర్యం అందించేట్లు తర్వలు తీసుకోవలసిందిగా కూడా ఆయన కోరారు.

కాంగోలోని భారత సైనికుని బుద్ధిబలం

వైర్‌లెస్ సందేశాలు పంపేందుకు కొత్త పరియల్ తయారీ

లియోపాల్డ్‌విల్, ఆగస్టు 26

"ఉపాయముంటే ఉత్సాహం తప్పు" అంటారు పెద్దలు. ఉపాయమున్నవారు ఎక్కడయినా - రాణిస్తారు. మనదేశములోనే కాదు. ఏ దేశంలో అయినా, ఇపుడా, కాంగోలో మరీని. పనుంటే ప్రతి సమస్యను ఏ ప్రదేశంలో నూనో సంప్రదించి - పరిష్కరించడానికి కాలినంత సమయం వుండదు కాబట్టి. వ్యయం శక్తిపైనే ఆధారపడి చిక్కులను విడదీసుకోవాలి.

లియోపాల్డ్‌విల్లిలో భారత సైనిక సిగ్నల్ దళంలో పనిచేస్తున్న యువకుడయిన, సిగ్నల్‌మన్ నాయక మహమ్మద్ యూసుఫ్ యిందుకు ఒక చక్కని ఉదాహరణ. పడుతున్న ఎలక్ట్రిక్ రైలుబండి నుంచి వైర్‌లెస్ సందేశం పంపడంలో చిక్కు ఏర్పడినప్పుడు ఆయన తన బుద్ధిబలాన్ని, చాకచక్యాన్ని ప్రదర్శించేందుకు అవకాశం కలిగింది.

లియోపాల్డ్‌విల్లినుంచి దాదాపు 800 మైళ్ళ దూరములోవున్న కామిబాకు రాబోతా శాంతిశిబిరాలకు తీసుకువెడుతున్న ప్రత్యేక రైలుబళ్ళకూ, సైనిక స్థావరానికీమధ్య వైర్‌లెస్ సంబంధాలను సంరక్షించే కార్యక్షేత్రం యీబ్రిగేడ్ సిగ్నల్ దళానిది. మొదటి దాదాపు 200 మైళ్ళ దూరమూ అంటే లూబా వరకూ ఎలక్ట్రిక్ రైళ్ళు నడుస్తాయి. శాంతిశిబిరాలకు తీసుకువెళ్ళే రైలుబండి లియోపాల్డ్‌విల్లినుంచి బయలుదేరిన తరువాత వైర్లెస్ పెట్టెతో రైలు నడుస్తూండగా పనిచేయడం సాధ్యపడలేదు. పోల్టేజి (25 వేల వోల్టులు) హెచ్చుగా వుండడంవల్ల కారి పరియల్ పనికిరాలేదు. అంటే రైలు బండి అగి నప్పుడే అ పెట్టెలో పని చేయడం సాధ్యమవుతుంది. అప్పుడే కాదు పంపేశాలు పంపడానికి వీలవుతుంది. రైలుమార్గం చుట్టుప్రక్కల దట్టమైన పొదలువుండి అది ప్రమాద ప్రాంతం కావడంవల్ల రైలు బండికీ సైనిక స్థావరానికీ మధ్య వైర్‌లెస్ సంబంధాలు ఎల్లప్పుడూ వుండేటట్లు చూడడం శ్రద్ధదృష్ట్యాఅవసరమైంది.

తన దళానికి మేజర్ ఎస్.ఎస్. జావార్ యీ యిబ్బందిని గురించి చెప్పగా విని తక్షణం నాయక్ యూసుఫ్ ఒక కొత్త పరియల్‌ను తయారుచేయ ఉద్యుక్తుడయ్యాడు. వోల్టేజి ఎక్కువగా వుండడంవల్ల, రైలు పెట్టెకు బయటవుండే పరియల్‌ను తీసివేయవలసి వచ్చింది. కొద్ది ప్రయోగాలుచేసిన అనంతరం, ఆయన రైలుపెట్టెలోపల కూడదగు ఒక ప్రత్యేకమైన పరియల్‌ను రూపొందించగలిగాడు. యూసుఫ్ అదృష్టము కలిసివచ్చింది. రెండవ శాంతిశిబిరాలు బండిలో వెళ్ళే సిగ్నల్ దళం అధ్వర్యం ఆయనకే అప్పగించబడింది.

అంటే, తన కొత్త పరియల్‌ను పరీక్షా సమయం.

లియోపాల్డ్‌విల్లి నుంచి రైలు బండి కదిలి, ఆ తరువాత 24 గంటలలో కామిబా చేరేవరకూ ఎక్కడోటనిక్కా "శభాష్ యూసుఫ్ శభాష్" అన్న మాటలే. ప్రతి సందేశము తోడరకూ తముగా ప్రసారంచేయబడింది. బ్రిగేడ్ దళపాయి, బ్రిగేడియర్ ఆర్ ఎస్. వోరోష్టా, భారత సిగ్నల్ దళం దళపాయి, కెప్టెన్ కార్నల్ కృష్ణమూర్తి యూసుఫ్ బుద్ధిబలాన్ని, పని పాడి తనాన్ని ఘనముగా ప్రశంసించారు.

రైలుబళ్ళు కాలుకా కాందిశీకులను గమ్యస్థానం చేర్చాయి. కాని, యూసుఫ్ కృషి చిరస్మరణీయంగా ఉంటుంది. ఎలక్ట్రిక్ రైలు బండిలో వైర్‌లెస్ ప్రసార సాధనాలతో పని చేసే టప్పుడల్లా యూసుఫ్ అవిశ్రాంతగా అమూల్యమైనదిగానే పరిగణింపబడుతూ వుంటుంది.

ఇరాన్‌కు అమెరికా సైనిక సహాయం

షాతోను, ప్రభుత్వంతోను చర్చించిన ఉపాధ్యక్షుడు లిండన్ జాన్సన్ ప్రకటన

టెహరాన్, ఆగస్టు 26

ఇరాన్‌లో అమెరికా సైనిక సహాయాన్ని గురించిన కొత్త భారీ సూచనలు త్వరలో ప్రతిపాదింపబడుతాయని అమెరికా ఉపాధ్యక్షుడు లిండన్ జాన్సన్ నేడు ప్రకటించాడు.

లిండన్ జాన్సన్ ప్రస్తుతం మధ్యప్రాచ్య పర్యటనలోఉన్నాడు. అతడు గత శుక్రవారం నాడు టెహరాన్ వచ్చి ఇరాన్ రాజు మొహమ్మద్ రెజా పహ్లవీతో పలుమార్లు చర్చలు సాగించాడు. ఇరాన్‌కు అమెరికా సైనిక సహాయాన్ని గురించి ప్రభుత్వాధినాయకులతో కూడా చర్చించి నేడు టిహరాన్‌లో జాన్సన్ అంతరాన్ని వెళ్ళారు.

ఉభయ ప్రభుత్వాల ఉద్దేశాలు, అభిప్రాయాలూ సమానంగా ఉన్నట్లు తాను తెలుసుకున్నానని తన పర్యటన సమయంలో జాన్సన్ విలేకరులతో చెప్పారు.

అంతర్విశ్వ విద్యాలయాల టేబుల్ టెన్నిస్ పోటీలు

విజయవాడ, ఆగస్టు 26

సింహళంలో జరుగనున్న అంతర్విశ్వ విద్యాలయాల టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొనుటలో ఆంధ్ర విశ్వవిద్యాలయం తరపున పాల్గొనవలసినవారి యీ క్రింది వారిని ఎన్నికచేశారు.

మురళీసుందరం (కెమికల్-మెకానికల్ కాలేజి, గుంటూరు) టి.వి. యస్. వీరభద్రరావు (హిందూ కాలేజి, గుంటూరు) వి. రామారావు (యూనివర్సిటీ కాలేజి, వాల్తేరు) వి. గోపాలకృష్ణారావు (వ్యవసాయ కళాశాల, బాపట్ల).

స్టాండ్ బైస్:- దేవిదాస్ ఎస్. కామత్ (ఆంధ్ర లయోలా కాలేజి, విజయవాడ) కె. శ్రీనివాసరావు (గవర్నమెంటు ఆర్ట్స్ కాలేజి, కాకినాడ).

ఆంధ్ర లయోలా కాలేజి ఫిజికల్ డైరెక్టర్ శ్రీ వి. సూర్యప్రకాశరావు టీమ్ మేనేజర్‌గా వ్యవహరిస్తారు. (సు వి.)

క్షేత్ర సమాచారం:

పశువులకు వచ్చు జబ్బులు

దూడలు తెల్లగా పారుకొనుట

తెల్లగా పారుట అనేది దూడలకు వచ్చు అంటు సంబంధమైన రోగము. సామాన్యంగా పుట్టినవారము రోజులలో నీ రోగము దూడలకు పట్టును. కొన్ని సందర్భములలో పుట్టిన కొన్ని గంటలలో యీ రోగము తగులును.

దూడలు పారినపుడది తెల్లగానైనా, లేక లేత పసుపు రంగుగా గానియుండును దూడలు త్రాగిన పాలు అందలి క్రొవ్వు పదార్థమును (వెన్న) జీర్ణించుకొన లేక పోవుటచేఇది సంభవించును. అప్పుడు దూడ తిక్కి పోవును. పాలు కుడవలేదు అంటూనే తగు చికిత్స గనుక చేయని యెడల ఆ దూడ చని పోవును

దూడలలో యీ పారుడు రోగము కన్పించినదానిని బట్టి ఆ పశువులతలన పాలన సరిగా లేదని అంటూనే అనేక పశువులు దూడలను తరిచు ప్రమాదకరమగా నున్న ప్రాంగణము లందు పెంచినపుడు, పాధ్యమైనంతవరకిట్టి రోగములను రాకుండా చేయుటకు నీలు పడును.

దూడలకు పారుడు రోగము వచ్చిన వెంటనే పశువైద్యునిచే చికిత్స చేయించవలెను. పశువైద్యుని సహాయము అందేలోపల రోగము తగిలిన దూడలను వేరు చేసి, ఆ పశువులకొట్టములో క్రిమి సంహారక మందులను చల్లవలెను. దూడలు ఎక్కువగా నున్నప్పుడు వాటిని చిన్న చిన్న గుట్టలుగా విడదీసి, వాటిని వేరువేరుగా కట్టి వేయవలెను వాటికి మితముగా మేత వేయుట మంచిది దూడు పొట్ట పాలతో, ఒక పాలు నిమ్మ రసము కలిపిన నీటిని కలుపుట మంచిది. ఆ దూడకు ఒక వెంటాడు అముదము నిత్యవలెను. ఆ తరువాత మంచి వెండెం గంటలకు మరొకసారి అముదము త్రాగించవలెను.

పొదుగుపై పుండ్లు

ఆవులందును, గేదలందును పొదుగు పైపుండ్లు కడుగు, పాలు తీయుచూనాడు తమలో గట్టిగా పట్టి పితుకుట వలనను లేక బాగా జారిని పట్టి పొగడియుట వలన పిలుండ్లుకడుగు.

ఎక్కువ సేపు రొమ్ములను పితుకుట వలన పుండ్లు కడుగు. అటు లేక దూడలు రొమ్ములనుండి రొందర రొందరగా పాలు త్రాగుట వలనను లేక అవి పండ్లతో రొమ్ము కొరుకుట వలనను కూడ రొమ్ములపై పుండ్లు కడుగు. లేక సరిగా లేకపోయినను కడుగొన్నప్పుడు రొమ్ములపై పుండ్లు కడుగు

రొమ్ము పై పుండ్లు కడిగపుడది జారిపోవును. అది కడిగి జారిపై గంట్లు కడుగు. అమిత బాధగా నుండును' అందువలే పాలు తీయుట చాల కష్టము.

ఆవులకుగాని, గేదెలకుగాని యిట్టి పుండ్లు కడిగపుడు, అందుకుగల కారణములను తొలగించుటకు కృషి చేయవలెను ఆ పశువును తరుచు క్షుభముగా పాడిగానున్న ప్రదేశములో నుంచవలెను. పాలు తీయునపుడు వ్యాసలీను రొమ్ములపై వలువగా పూయవలెను. పాలు తీసిన తర్వాత రొమ్ములను వేడి నీళ్లు నూరు పొళ్ళకు ఒక పాలుపొటాషియం పర్మాంగనేటు కలిపి, ఆ ద్రావణములోగాని లేక ఒక వెంటాడు ఉప్పు గలిపిన నీటిలో గాని కడుగవలెను. ఆ తరువాత పాడిగా నున్న వెంట్రటి గడ్డితో పొదుగునకు క్షుభముగా తుడిచి, నల్బాపైడు ఆయింటుమెంటు (ఎనిమిదిరోజు పాలు గలిగి) నుగాని లేక బోరిక్ లేక జింకఆయింటుమెంటును గాని రొమ్ములపై పూయవలెను.

ఎద్దులకు నాగలికర్రు గాయము

దున్నునపుడు ఎద్దులు వెనుక కాళ్ళ గిట్టల వెనుక నాగలి కర్రు తాడుతు కొని పుండ్లు కడుగుట జరుగును. పుండ్లు కడిగ ఎద్దులను తనువిశ్రమ చేయకుండా రైతులు అశ్రద్ధగా నుండెదరు. దాని ఫలితముగా వేడి, మట్టి, ధూళి, ఆ పుండు లోనికి పోవుటచేవిషపెక్కుట సంభవించును ఆ భాగ మంతయు నుంట పుట్టుటచే జారి పోవును. ఎద్దు నుంటును ఇక పని చేయలేదు.

కర్రు తాడుచుకొనిన వెంటనే రైతు తన శ్రద్ధతీసుకొన్న అశ్రద్ధ చేసినచాలా కాలము పని కాయెద్దు పని చేయజాలదు. ఎద్దుకు పుండు కడిగ వెంటనే పని నిలిపి పొలమన్నదడి బయటకు తీసికొని వచ్చి, నీళ్లతో; లేక కర్రాంగానేటు లోషనతో శుభ్రపరచవలెను.

క్షుభముగా మన్ను గుడో జారి గిట్టపై తాళ్ళాకాలికపు కట్టు కట్టవలెను. తరువాత దగ్గరలో నున్న పశువైద్యశాలకు ఎద్దును తీసికొని పోయి చికిత్స చేయించవలెను. సరియగు చికిత్స చేయించినచో రెండు రోజుల లోపలనే పని చేయించుట కు పనికి వచ్చును.

చెణుకులు

సామాన్యంగా పాటు కడు పశువుల కాళ్ళయందు చెణుకులు పట్టుట జరుగును. పశువు కాలు జారుట వలనగానీ, పడచుటలో తడబడుట వలనగానీ, పడి పోవుట వలనగానీ యీ చెణుకులు వచ్చును. ఒకొక్కప్పుడు మోయలేని బరువులను మోసి పూనికబట్టి లాగించుట వలన కూడ చెణుకు వచ్చును.

చెణికినపుడు భాగము వేడిగా నుండి వాచి పోవును. బాధగా నుండును. ఆ పశువు కుంటును.

పశువులకు, ముఖ్యముగా పని చేయు ఎద్దులకు, గుర్రములకు జాగ్రత్తగా చికిత్స చేయించవలెను. ఒకొక్కప్పుడు మరెట్టి చికిత్స లేకుండ గనే పని చేయించకుండా కొద్ది రోజులపాటు విశ్రాంతి నిచ్చిన యీ చెణుకు పోవుట కాస్కారము కలదు. పిమ్మట పని చేయించవచ్చును.

చెణుకుపట్టినచోట ధారాళముగా తన్నీటిని పోసి, దానిపై తడిగుడ్డను కట్టుగా కట్టవలెను. ఆ తడుపుతూ ఆ చెణుకు పట్టినచోట ఆవ్యాని నియాకర్పూరము, వెల్లడోనా పెండలను వాటిలో నేదో యొకదానినే ప్రతి రోజూ రెండు లేక మూడు పూట్ల చెణుకు పోవునంతవరకు రుద్దుచుండవలెను.

ఈ చికిత్సవలన మూడు ఎట్టి సమస్యలను కన్పించకపోయిన, పశువైద్య శాఖాధికారుల సహాయమును, సలహాలను, పొందవలెను.

వరిపైరు కోసినతర్వాత వేరుశెనగ పైరు

ఆంధ్రప్రదేశ్ లోగాని, మైసూరు రాష్ట్రంలోగాని వరి పైరు కోసిన తర్వాత, రెండు మూడు నెలలకరకాలాలంలో నేను పుంటుండనుకుంటే, అందు వేరుశెనగ పైరును చక్కగా పండింప వచ్చునుగాని, నీరు పెట్టి పండించిన దినుసుకు రెక్కువగా లభిస్తాయి. ఎక్కువగా గాలిపోయినా, వేరుశెనగ పైరుకు రెండు మూడుపాట్ల నీరు పెడితే చాలు.

వరి తర్వాత మూడుపంటల వెనలశోకసమచ్చే గుత్తి వేరుశెనగ రకములనే వరి యనంతరం పండించాలి. టి. ఎస్. వి. 9; ప్యానిక్ ఇంప్రూవ్డ్, జి. హెచ్. 8 అనే మేలురకపు వేరుశెనగ సంకరాల నీ ప్రాంతములందు పరిశుద్ధంకరం పండించవచ్చును.

నీరు పెట్టకుండా పండించిన ఎకరాకు దాదాపు 400 నుండి 700 పౌనుల వరకు వేరుశెనగ దినుసుడి లభిస్తుంది. కాగా, పైనచెప్పినట్లు లేకగా రెండు మూడుపాట్ల గమన వేరుశెనగ పైరుకు నీరు పెట్టినట్లయితే, ఎకరాకు 2000 పౌనుల వరకూ దినుసుడి లభిస్తుంది.

ఈవిధంగా వరి కోసినతర్వాత నీరు పెట్టకుండా వేరుశెనగ పండించినపుడు లేకరాకు రు 200 నుండి రు 300 లు ఆదనపు ఆదాయంకాగా; నీరు పెట్టి పండించినప్పుడు రు 600 నుండి రు 1000 లు అదనపు ఆదాయం వస్తుంది. కాబట్టి అవకాశమున్నచోట్ల వరి యనంతరం మాగాణిలో వేరుశెనగను పండించి, రైతులదనపు లాభం పొందవచ్చును

కోళ్ళ తిండిలో గిరిజలకు బదులు వేరుశెనగ పిండి

కోళ్ళ తిండిలో ధాన్యాల (గింజల) కు బదులు వేరుశెనగపిండిని కలుపవచ్చును, ఈసంధ్య జరిపిన పరిశోధన లనుబట్టి, కోళ్లకు పెట్టే తిండిలో (బదులునుబట్టి) సూటికి 45 పాళ్ళ మేర వేరుశెనగపిండిని కలుపవచ్చునని, అవిధంగా చేసినపుడు, ఆహార విలువ ఏమాత్రం తగ్గిపోదని తెలియవచ్చింది.

కోళ్ళను పెంచేవారు కోళ్ళతిండికి ఎక్కువఖర్చు పెట్టవలసివస్తోంది. అంటే మొత్తంఖర్చులో సూటికి 60 పాళ్ళు ఒక్క తిండికే అవుతుంది. కాబట్టి కోళ్లకు పెట్టేతిండి ఖరీదు ఎంత తగ్గితే అంత ఎక్కువలాభం చేకూరుతుంది.

కోళ్ల తిండిలో గిరిజలకు బదులు వేరుశెనగపిండికే ఎక్కువగా చేర్పుట వలన ఆ తిండికయ్యే ఖర్చు చాలా తక్కువటయోగాక, అతిండి తిన్న కోళ్లు, గుడ్లు కొక్కువగా పెడతాయనీ, అవి ఎక్కువ బరువు తూగుతాయనీ ఈ విషయమై పరిశోధనలు చేసిన కుక్కుటపరిశోధకులు తెలుపుతున్నారు.

చెరుకు, పంచదార ధరలు

టారిఫ్ కమిషన్ నివేదిక వివరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 26

తెల్లపలుకు పంచదార ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలు ఖరీదుచేసే చెరుకుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం కనీస ధరను నిర్ణయిస్తుంది. దీనికితోడు 1958-59 చెరుకు పంట సంవత్సరం నుంచీ చెరుకు ఉత్పత్తిదార్లకు 1955 సంవత్సరపు చెరుకు కంట్రోలు ఉత్తర్వు షెడ్యూలు మేరకు కావలసివున్న పక్షంలో అదనపు ధరకు కూడ అర్హత కలిగి వున్నారని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఇటీవల పత్రికా ప్రకటనలో తెలియచేసింది. ఈ షెడ్యూలులో పేర్కొన్న సూత్రం లోప భూయిష్ఠంగా వున్నదనీ పంచదార ఫ్యాక్టరీలనుంచీ చెరుకు రైతులవద్దనుంచీ ప్రభుత్వానికి విజ్ఞప్తులు వచ్చాయి. టారిఫ్ కమిషను 1959 లో సమర్పించిన నివేదికలో పంచదార పరిశ్రమకు సంబంధించిన ధరల స్వరూపంలో కొన్ని మార్పులు సూచించింది. అదనపు ధర నిర్ణయానికి చట్టసమ్మతమైన సూత్రంలో కొన్ని సవరణలు అవసరమైనాయి. ఉత్తర ప్రదేశ్, ఉత్తర బీహార్, పంజాబు రాష్ట్రాలలో పంచదార ఫ్యాక్టరీల వద్ద ధర కంట్రోలు ఉత్తర్వు 1958 జూలైలో జారీ చేశారు. పై విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఆ సిద్ధాంతం విషయంలో మార్పులు సూచించ వలసినదిగా టారిఫ్ కమిషన్‌ను ప్రభుత్వం కోరింది. 1961 జూన్‌లో టారిఫ్ కమిషన్ నివేదికను సమర్పించింది, ఆ నివేదిక అందిన తర్వాత చెరుకు ధరలపై కంట్రోలు తొలగించబడింది. పంచదార ఉత్పత్తి ప్రోత్సాహక చర్యలు కూడ రద్దు చేశారు. పంచదార ఎగుమతి పెంపుదల కృషికూడ తీవ్రతరమైనది. చెరుకు ధరను పంచదార పాలును బట్టి నిర్ణయించడం అవసరమైనది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని టారిఫ్ కమిషన్ సిఫార్సులను పరిశీలించ వలసి వున్నది.

చెరుకు ధరను పంచదార ధరతో ముడిపెట్టడం క్షేమకరం కాదని సాధ్యమైనంత త్వరలో తొలగించాలని టారిఫ్ కమిషన్ సిఫార్సు చేసింది. అయితే 1961-62 చెరుకు పంట కాలం వరకూ ఈ సూత్రం అమలులో వుంటుంది. అదనపు ధర సౌకర్యం పంచదార ధర చట్టరీత్యా కంట్రోలు చేయబడిన ప్రాంతాలకు కూడ దానిని వర్తింపచేయాలి.

పంచదార ఫ్యాక్టరీ వారికి లభించిన అదనపు ధరలో రైతుకు 45 శాతం, మిల్లరుకు 30 శాతం, మిగిలిన 25 శాతం మిల్లరుకు బాటాపై పమ్రుల కింద వుండాలని టారిఫ్ కమిషన్ కొత్త సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది. 1959-60, 1960-61 సంవత్సరాలలో చెరుకు ఉత్పత్తి పెంపుదలకు కల్పించిన సౌకర్యాలు కూడ అదే నిష్పత్తిలో పంచిణీ కావాలన్నారు.

చెరుకు రైతులు ఫ్యాక్టరీకి సప్లై చేసిన చెరుకు నాణ్యాన్నిబట్టి ధర చెల్లించే పద్ధతిని సాధ్యమైంత త్వరలో ప్రవేశపెట్టాలని కూడ కమిషన్ సిఫార్సు చేసింది. ఈ లోపుగా అంతకు ముందు పంటకాలంలో సప్లై చేసిన పంచదార చెరుకులోని పంచదార పాలును బట్టి చెరుకు ధర నిర్ణయించాలన్నారు.

ప్రభుత్వం అన్ని విషయాలను జాగ్రత్తగా పరిశీలించి చెరుకు ధర అంత క్రితం పంట కాలంలో చెరుకులోని పంచదార పాలును బట్టి నిర్ణయించే పద్ధతి 1962-63 చెరుకు పంటకాలంనుంచీ అమలు జరపడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ప్రకటన జారీ చేశారు. కొత్త సూత్రం మరింత క్లిష్ట పరిస్థితికి దారి తీస్తుంది కాబట్టి 1958-59 నుంచి 1961-62 వరకూ ప్రస్తుత సూత్రాన్నే కొన్ని మార్పులతో అమలు జరపడానికి నిర్ణయించారు.

టారిఫ్ కమిషను సిఫార్సులను దృష్టిలో పెట్టుకుని 1959-60, 1960-61 లలో అనుమతించిన ప్రాతిపదిక ఎక్స్‌ఎ పన్నులో 50 శాతం రిబేటులో 25 శాతం పరిశ్రమకూ, మిగిలినది చెరుకు రైతు, ఫ్యాక్టరీ దారు వినియోగించు కోవాలని నిర్ణయించారు.

టారిఫ్ కమిషను సిఫార్సులపై నిర్ణయాలు చేసేటప్పుడు, చెరుకు ధరల సమస్య చరిత్ర, చక్కెర పరిశ్రమపై యీ ధరల ప్రభావం, ఫ్యాక్టరీలకు తగినంతగా చెరుకు సప్లై చేయవలసిన అవశ్యకత, రైతుకుపరమైన ధర గిట్టుబాటు అయ్యేటటు చూడవలసిన అవసరం, చెరుకు సేద్యం అభివృద్ధి దీర్ఘకాలిక అవసరాలూ, విశాలజాతీయప్రయోజనాల దృష్ట్యా, దేశంలో చక్కెర ఉత్పత్తి-యీ విషయాలను ప్రభుత్వం పరిశీలించింది. ప్రస్తుత పరిస్థితిని కూడా దృష్టిలో పెట్టుకుంది. చక్కెర ధరలపై యిప్పుడు కంట్రోలు లేకపోయినా, అప్పుడప్పుడు చక్కెరను విడుదల చేయడం ద్వారా, చక్కెర ధరలను హేతుబద్ధమైన పరిమితులలో వుంచుతున్నారు.

చక్కెర ధరల నిర్ణయానికి సంబంధించిన సూత్రాన్ని కొనసాగించడానికి యిక అవసరం లేదని ప్రభుత్వం భావిస్తున్నందున, 1962-63 నుంచి యీ సూత్రం అమలును రద్దు చేయాలన్న టారిఫ్ సంఘం సిఫార్సును భారత ప్రభుత్వం ఆమోదించింది. అయితే ఈ నిర్ణయం ప్రాతిపదికకు భిన్న రీతులలో చక్కెర ధరలు మారినట్లయితే అట్టి పెరుగుదల వల్ల కలిగే లాభం రైతుకు కూడా సమంగా కలిగేటట్లు తగు చర్యలు తీసుకునే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుంది.

ఈ కమిషను సిఫార్సులపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు రైతులకూ, చక్కెర పరిశ్రమకూ లాభదాయకంగా వుండగలవనీ, జాతీయ ప్రయోజనం కూడా నిర్ధించగలదనీ ప్రభుత్వం విశ్వసిస్తోంది. ప్రభుత్వానికి రైతులు చక్కెర పరిశ్రమ యథామామూల సహకారం పూర్తి గాలభించగలదని ప్రభుత్వం ఆశిస్తోంది.

కాఫీరైతు బోర్డు సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 26

కాఫీరైతు బోర్డు ఈ వారము న్యూఢిల్లీలో బోర్డుఅధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయశాస్త్రకర్తంఘం అధ్యక్షులుయిన శ్రీ వి. నిత్యవారాయణరావు అధ్యక్షత క్రింద సమావేశమైంది.

ఈసమావేశములో మొదట శ్రీ శ్రీ ఎస్. వి. జామారచించిన "సిద్ధాంత కౌముది," "అష్టాధ్యాయి" అనే గ్రంథాలను పునర్ముద్రించడానికి తప్పనిసరిగా అవసరమైన శైలిని సమ్మంజూరు చేయవలసిందిగా ఢిల్లీలోని మెస్సర్స్ మోతీలాల్, బనారసీదాస్ కంపెనీ పెట్టుకొన్న దరఖాస్తులను కాఫీరైట్ బోర్డు పరిశీలించింది. యీ కంపెనీవారు తాము ఈ పుస్తకాల కాపీరైటు హక్కుదారుల వద్దనుంచి వీటిని తిరిగిముద్రించడానికి, దయచేసి తమకు కళ అనుమతి లభించిందనీ, అందువల్ల తమ అర్జీ ఉపసంహరించుకోగోరుతున్నామని తెలిపిన మీదట ఈ బోర్డు అందుకు అంగీకరించింది.

అటు తర్వాత శ్రీ శ్రీ శ్రీ కాలగంగాధర తిలక్ రచించిన వేదాలలో "అర్కిటెక్ నివాసం" అనే ఆంగ్ల గ్రంథాన్ని హిందీలోకి అనువదించడానికి శైలిని నిమిత్తము ఢిల్లీకి చెందిన శ్రీ విశ్వేశ్వర్ నాథ్‌కు పెట్టుకొన్న దరఖాస్తును పరిశీలించారు. ఈ గ్రంథం కాఫీరైటు హక్కుదారుని తరపున హాజరైన వకీలు శ్రీ గణపత్ రాయ్ ఈ శైలిని మంజూరు చేయడానికి వ్యతిరేకముగా వాదించారు. ప్రారంభ విచారణ తరువాత ఈ కేసు 1962 సెప్టెంబరు 1వ తేదీకి వాయిదా పడింది.

రాజస్థాన్‌లో అణు విద్యుత్తు కేంద్రం

ప్రారంభదశలో 200 మెగావాట్ల విద్యుదుత్పత్తికి అవకాశం

న్యూఢిల్లీ, ఆగస్టు 27

రాజస్థాన్‌లో కోటావద్ద రాణాప్రతాప్ సాగర్ ప్రాంతంలో భారత ప్రభుత్వం ఒక అణు విద్యుత్తు కేంద్రాన్ని నెలకొల్పడానికి నిశ్చయించింది. ప్రారంభదశలో ఈ కేంద్రంలో 200 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. ప్రకృతివిధంగా ఇత్యమయ్యే యురేనియంను ఇంధనంగా ఉపయోగిస్తారు. ఈ అణు విద్యుత్కేంద్రం 1967 వ సంవత్సరాంతంలోగాని 1968 వ సంవత్సరం ప్రారంభంలోగాని పూర్తి అవుతుంది. 4 వ ప్రణాళికాకాలంలో విద్యుత్తుయిక్కట్టుంచి సరఫరాచేయడం ప్రారంభిస్తారు.

కెనడాలో రూపొందించిన కాండూ అణు విద్యుత్కేంద్రం నమూనాలోనే ఈ కేంద్రంకూడా నిర్మించబడుతుంది. సహజ సిద్ధంగా లభ్యమయే యురేనియం ఆక్సైడ్‌ను ఇంధనంగాను, భారీ జలాన్ని మాడరేటరుగాను శీతలీకరణకు ఉపయోగిస్తారు.

అణుశక్తిశాఖ, కెనడా అణుశక్తి లిమిటెడ్ కంపెనీ కలిసి నిరుడు ద్విశతి యార్థంలో నియమించిన సంయుక్త ఇండియా-కెనడా సాంకేతిక బృందం ఈ అణు విద్యుత్కేంద్రం నిర్మాణానికి మొత్తం సుమారు రూ. 80 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసింది.

భారత ప్రభుత్వం అయితే కాండూ సమానా విద్యుత్కేంద్రాన్నే నిర్మించాలని కోరుతున్నదిగాని, దీనిని నిర్మించే విషయమై అంతిమ నిర్ణయం కెనడాకు ఇండియాకు అర్థికసహాయం సాంకేతిక సహకారం మొదలైన విషయాలపై సంతృప్తికరమైనఒడంబడికలు కుదరడంపై ఆధారపడి ఉంటుంది. ఒక అసువైన అనుబంధ సంస్థ ద్వారా అణుశక్తిశాఖవారి ఈ విద్యుత్కేంద్రాన్ని నిర్మిస్తారు. దీని నిర్మాణానికి మొత్తంగా కాంట్రాక్టును ఏ విదేశీ కంపెనీకో ఇవ్వడం జరుగదు, కాండూ రకం అణు విద్యుత్కేంద్రం చాల ఆధునికమైనది.

దీనికి సుమారు 52 టన్నుల యురేనియం ఆక్సైడ్ ఎప్పటికప్పుడు నిలవలో ఉంచుకుంటే సరిపోతుంది. ఏటా సుమారు 26 టన్నుల యురేనియం ఆక్సైడ్ ఖర్చు అవుతుంది.

ఇంత విద్యుత్తును బొగ్గుతో ఉత్పత్తి చేస్తే రోజూ సుమారు 2000 టన్నుల బొగ్గును కేంద్రానికి రవాణా చేస్తూ ఉండవలసి వచ్చేది. అణువిద్యుత్కేంద్రం స్థాపన వల్ల ఈ రవాణా పని తప్పుతుంది.

బీహార్‌లో జాదుగూడా వద్ద అణు విద్యుత్తుశాఖవారు ఒక యురేనియం గని తవ్వుతున్నారు. గనివద్ద రోజుకు 1000 టన్నుల ఖనిజాన్ని అసువైన రూపంలోకి మార్చడానికి ఒక మిల్లును ఏర్పాటు చేస్తున్నారు. ట్రాంబేలోని అణుశక్తి సంస్థ దూరాంచించిన విధానం ప్రకారం ఈ మిల్లును నిర్మించి నిర్వహిస్తారు. ఒక భారతీయ ఇంజనీరింగు కంపెనీ ఈ మిల్లును నిర్మిస్తుంది.

లండన్‌లో భారతీయ నాట్య అకాడమీ

శ్రీరామ్ గోపాల్ కృషి

లండన్, ఆగస్టు 26

లండన్‌లో త్వరలో భారతీయ నాట్య అకాడమీని ప్రసిద్ధ భారతీయ నాట్య కళాకారుడు శ్రీ రామ్ గోపాల్ ఏర్పాటు చేయనున్నారు. లీసెస్టర్ స్క్వేర్‌లో ఏర్పాటు చేసే యీ కేంద్రంలో భారతీయ సంగీత నాట్యములలో శిక్షణ ఇస్తారు

శ్రీరామ్ గోపాల్ ఈ కేంద్రానికి డైరెక్టరు. ఉత్తమ కళాకారులు ఇందులో పనిచేస్తారు. కళల చరిత్ర వంటివి కూడా నేర్పుతారు.

"ఫ్లైస్ట్ గాడ్స్ డాన్స్" అనే పర్యటిత్రమును బ్రిటిష్ కళాకారుల సహాయముతో శ్రీరామ్ గోపాల్ ఇప్పుడు తయారు చేస్తున్నారు. "థండర్ ఇన్ ది హిమాలయాస్" అనే మరో చిత్రానికి కావలసిన సన్నాహాలు చేస్తున్నారు.

రెండు అణ్వస్త్రములు

రష్యా ప్రయోగించిందని అమెరికా అణుశక్తి కమిషన్ వెల్లడి

వాషింగ్టన్, ఆగస్టు 26

రష్యా నిన్న 2 అణ్వస్త్రపరీక్షలు జరిపిందని అమెరికా అణుశక్తి కమిషన్ ప్రకటించింది పెద్దమొగా టన్నుల శక్తిగల ఒక అణ్వస్త్రము నొవాయా జెంలియా ప్రాంతములో ప్రేల్చబడిందని, అంతకన్నా స్వల్ప శక్తిగల మరొకటి మధ్య సైబీరియాలోని సెమిపలాటిన్స్క్ ప్రయోగ కేంద్రములో ప్రేల్చబడిందని కమిషన్ వెల్లడించింది.

ఫ్లాంపెస్‌కు "సుఖోయ్" రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 26

భారత దేశంలో నిర్మించిన ఆవోరి 748 "సుఖోయ్" విమానము ఆగస్టు 28వ తేదీన ఫ్లాంపెస్ వచ్చింది. ఈ విమానము కాంబోడియాలో మూడు రోజులపాటు సూపర్వీక్షణ జరుపుతుంది. ఈ విమానాన్ని నడిపించే సిబ్బందికి గ్రూప్ కేప్టెన్ కర్కరన్ నాయకత్వం వహిస్తున్నారు. సుఖోయ్ తో కాంబోడియా వైమానికదళ ఉపప్రధాని, కమాండంట్ కెహాలన్, భారతీయ రాయబారి శ్రీ రఘు నాథ్ సింగ్, స్థానిక భారతీయులు స్వాగతం యిచ్చారు.

జిల్లా పరిషత్తు స్కూళ్ల భవనాలకు 4 లక్షలు అప్పు

మంజూరు చేయవలసిందని వరంగల్ జిల్లా పరిషత్తు స్థాయీసంఘం విజ్ఞప్తి

వరంగల్, ఆగస్టు 26

వరంగల్ జిల్లా పరిషత్తు విద్యాస్థాయీ సంఘ సమావేశము పరిషత్తు కార్యాలయములో వరంగల్ కలెక్టర్ శ్రీ వి. త్రివిక్రమారావు అధ్యక్షతన ఇటీవల జరిగింది.

జిల్లాపరిషత్తు పాఠశాలలకు భవనాలు నిర్మించుటకై రూ. 4 లక్షలు ఋణం మంజూరు చేయవలసిందని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ సమావేశములో ఒక తీర్మానము చేయబడినది. జిల్లాలోని పంచాయతీ సమితుల నిర్వహణ నివేదికలను స్థాయీసంఘ సభ్యులు సమీక్షించి సమితులకు చెందిన అన్ని స్థాయీసంఘాల సమావేశాలు కనీసము 6 అయినా జరుపవలసిందని పంచాయతీసమితులకు విజ్ఞప్తిచేశారు. వాల్గల్ల స్థాయీసంఘము అర్వపల్లి మేదివల్లి అయోధ్యపూర్ గ్రామాలలో ఒక్కొక్క మంచినీటి బావి త్రవ్వుటకు చేసిన సిఫార్సు దృష్ట్యా వాటికి రు 5 వ స్థాయీసంఘము రూ. 44 వేలు మంజూరు చేసింది. జిల్లాలో వివిధ హరిజన సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుటకై నిర్దేశించిన రూ. 7,200 లు విలువ చేయు పథకాలను 5వ స్థాయీసంఘసభ్యులు ఆమోదించారు.

జిల్లా పరిషత్తు నిర్ణయాలు

వరంగల్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ వి. ధర్మారెడ్డి అధ్యక్షతన గతవారములో జరిగిన జిల్లా పరిషత్తు సమావేశములో 1961-62 కు చెందిన జిల్లా పరిషత్తు నిర్వహణ నివేదికను సభ్యులు సమీక్షించారు. నెల్లికుదూర్, వర్ధెల్లి బస్టాండ్ పూర్వవిస్తరణ బ్లాక్‌లను వచ్చే అక్టోబర్ 1వ తేదీనుంచి పంచాయతీ బ్లాక్‌లుగా రూపొందించవలసిందని విజిలోపాటు చేర్యాలలో పూర్వ విస్తరణ బ్లాక్ ఏర్పాటు చేయవలసిందని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ ఎత్తులు ఒక తీర్మానము చేశారు. జిల్లా అధికారులు పరిషత్తు, పంచాయతీ సమితులకు చెందిన స్థాయీసంఘ సమావేశాలకు హాజరు కావడానికి వీలుగా వాటిని ఏర్పాటు చేయవలసిందని వరంగల్ కలెక్టర్ చేసిన సూచన పరిగణించి ప్రతిపాదించిన పథకాలలో సమితుల స్థాయీసంఘ సమావేశాలు 2,3 జరాలలో జిల్లాపరిషత్తు స్థాయీసంఘ సమావేశాలు జరుపుటకు, పరిషత్తు సభ్యులు నిర్ణయించారు. జిల్లాలోని ఆర్థిక పరిస్థితిని వరంగల్ జిల్లాపరిషత్తు సభ్యులు పరిశీలించి సర్వత్రా ఆహార పరిస్థితిని సంతృప్తికరంగా వున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

జిల్లాలో ఉత్తమ బ్లాక్‌గా నిర్ణయించబడ్డ ములుగు పంచాయతీ సమితికి లభించిన మీడు ములుగు సమితి అధ్యక్షుడికి సమావేశంలో కలెక్టర్ చే బహూకరించబడినది. ములుగు సమితిలో 1961-62 లో చిన్న మొత్తముల పొదుపు పథకము అమలు జరుపుట ద్వారా దొక్కువ సొమ్మును సేకరించినందున దానిని జిల్లాలో ఉత్తమ బ్లాక్‌గా నిర్ణయించటము జరిగింది.

.....

యూనియన్ ప్రాంతాల సలహా సంఘాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 26

యూనియన్ ప్రాంతాల సలహా సంఘాలు కేంద్ర రక్షణాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అధ్యక్షతన క్రింద ఆగస్టు 29 నుంచి ఇక్కడ సమావేశమౌతాయి. త్రిపురా సంఘము ఆగస్టు 29న, హిమాచల్‌ప్రదేశ్ సలహా సంఘము 31న, ఢిల్లీ సలహా సంఘము సెప్టెంబర్ 1వ తేదీన సమావేశమౌతాయి.

.....

సమితి పరిషత్తుల బిల్లు

పంచాయతీలబిల్లు సెలక్టుకమిటీలు

హైదరాబాదు, ఆగస్టు 26

1961 వ సం.పు ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తుల బిల్లుకు సంబంధించిన జాయింట్ సెలక్టు కమిటీ మొదటి సమావేశం 1962 సెప్టెంబరు 20 వ తేదీన ఉదయము 9-30 గం.లకు హైదరాబాదులో శాసనసభా భవనాలలోని కమిటీ గదిలో జరుగుతుంది. 1962 సెప్టెంబరు 21, 22 వ తేదీలలో కూడా ఈకమిటీ వారు సమావేశమవుతారు.

1962 వ సం.పు ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీల బిల్లుకు సంబంధించిన జాయింట్ సెలక్టు కమిటీ తొలి సమావేశము, హైదరాబాదులో శాసనసభా భవనాలలోని కమిటీ గదిలో 1962 సెప్టెంబరు 17 వ తేదీన ఉదయము 9-30 గంటలకు జరుగుతుంది. 1962 సెప్టెంబరు 18, 19 వ తేదీలలో కూడా ఈ కమిటీ సమావేశాలు జరుగుతాయి.

గురజాడ శత జయంతి ఉత్సవాలు

నాటక పోటీలనుగురించి వివరణ

నిజాంబాద్ ఆగస్టు 26

గురజాడ శత జయంత్యుత్సవాల సంఘ కార్యదర్శి శ్రీ ఎం. వి. ఎస్ చలపతిరావు ఇలా తెలుపుతున్నారు.

మహాకవి "గురజాడ శత జయంత్యుత్సవ" ములు నిజాంబాదులో సెప్టెంబరు 15, 16 తేదీలలో జరుపు సందర్భమున "పోటీల నిర్వహణ" గురించి అనేక మంది వివరములను తెలుపుమనుచు జాబులు వ్రాయుచుండిరి. లోగడ, ప్రథమ పత్రికా ప్రకటన చేసిన సందర్భాన్ని గుర్తుకు తెస్తూ మరల పోటీల నిర్వహణ గురించి ఉత్సవ సంఘ నిర్ణయాలను పత్రికా ముఖముగ సర్వులకు వివరములను తెలియపరుచుచున్నాము.

పోటీలు: (1) వక్తృత్వ మందు (గురజాడ గురించి) (2) గేయాలయందు (గురజాడ రచితములు) (ఈ రెండు పోటీలు ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు మాత్రమే ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన వారు పాల్గొనవచ్చును.) (3) ఏకపాత్రాభినయ "గిరీశం" పాత్రకు సంబంధించిన విషయాన్ని తానే కళ్యాశుల్కంనుంచి ఎన్నుకొనవలెను. అభినయమునకు ప్రతి పోటీదారునకు 5 నిమిషములు కాలావధి యివ్వబడును.

2. గేయాల పోటీలలో పాల్గొనే పోటీదారు ఏ గురజాడ గేయాలనైనా ఎన్నుకొన వచ్చును ప్రతి పోటీదారునకు గేయ పోటీలలో 8 నిమిషములకాలావధి యివ్వబడును.

3. వక్తృత్వంలో పాల్గొనే పోటీదారునకు కూడా 8 నిమిషముల కాలావధి మాత్రమే యివ్వబడును, మాట్లాడవలసిన విషయం (గురజాడ గురించి) 10 నిమిషముల ముందు తెలియపర్చ బడును.

అన్ని ఖర్చులు పోటీదారులు మాత్రమే భరించవలయును. పోటీల కవసరమగు అన్ని వస్తు సామగ్రులు పోటీదారులు మాత్రమే తమవెంట తెచ్చుకొనవలెను. ప్రతి పోటీకి కనీసం 5 గురు పోటీదారులు తేనిప



హైదరాబాదు-ఎ

ఆగస్టు 28 మంగళవారం

405.4 మీ (740 కి.హెర్ట్జ్)

ఉ: 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని: (విజయవాడనుండి రిలే), 6-55 వార్తలు (తెలుగు వివరణ), 7-00 టి-టా, 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే), 7-30 విజయవాడ వార్తలు, 8-00 టి-టా, 8-15 హిం-టా, 8-30 టి. ఎస్. డొమింగో: పరోక్షం, 8-45 ప్రసార సమాప్తి.

మ: 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 వార్తలు 1-00 సుగంధ సంగీతం, 1-15 సుబ్బలక్ష్మి సంగీతం, 1-30 వాద్యగోష్ఠి, 1-50 టి-టా, 2-00 హైదరాబాద్ వార్తలు, 2-10 ఉ-టా, 2-30 హైదరాబాద్ వార్తలు, 2-30 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్యసంధిని (విజయవాడ నుండి రిలే), 6-30 నగరవాణి, 7-00 టి-టా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 సుగంధ సంగీతం, 7-45 రేడియో వర్తావాహిని, 8-00 ప్రసంగము (ఉర్దూ), 8-10 విరాము సంగీతం, 8-15 పరిచయ పత్రిక: శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-30 శ్రుతిసుధ సంగీత మాగ పైన్ కార్యక్రమము, 8-55 పార్లమెంటులో నేడు, 9-00 అం-టా, 9-15 ఉ-టా, 9-30 సంగీతపత్ర: హిందూస్థానీ సంగీత కచేరి (తాంబాయి నుండి రిలే), 11-00 వార్తా పరిణామ సమీక్ష, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కి.హెర్ట్జ్)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వార్తలు, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కి.హెర్ట్జ్)

8-00 హైదరాబాద్ ఎ వార్తలు, 8-45 ప్రసార సమాప్తి.

48.02 మీ (7140 కి.హెర్ట్జ్)

మ: 11-40 హైదరాబాద్ ఎ వార్తలు. 12-10 ఎస్. రాజమణ్యుల్లం. 12-30 హైదరాబాద్ ఎ వార్తలు, 2-30 వార్తా పఠన మాధవ, ఎస్. రాజమణ్యుల్లం, 2-30 ప్రసార సమాప్తి.

50.12 మీ (4990 కి.హెర్ట్జ్)

సా: 6-00 హైదరాబాద్ ఎ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 టి-టా, 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-45 హైదరాబాద్ ఎ వార్తలు, 8-00 సంస్కృత వార్తలు (విజయవాడ నుండి రిలే), 8-30 హైదరాబాద్ ఎ వార్తలు, 9-15 ఎ. టి. పి. పటరాజన్: క్లారినెట్, 9-30 హరికథా కాలక్షేపం (విజయవాడనుండి రిలే), 10-30 హైదరాబాద్ ఎ వార్తలు, 11-00 వార్తా పఠన మాధవ, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కి.హెర్ట్జ్)

ఉ: 6-30 సుప్రభాతం. 6-35 భక్తిరంజని, 6-55 ప్రసార తరంగిణి, 7-00 టి-టా, 7-15 సంగీత శిక్షణ, 7-30 దత్తాడ హిందూరంగరాజు: పరోక్షిక్, 8-00 అం-టా, 8-15 హిం-టా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 11-30 శాస్త్రిగానము, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 12-10 గానసుధ, 12-30 వార్తలు (హైదరాబాదునుండి రిలే), 1-00 పేరంటం స్త్రీల కార్యక్రమము, 1-30 జాతీయ వాద్యబృందం, 1-50 టి-టా, 2-00 వార్తావరణ మాధవ, ప్రసార సమాప్తి.

